సేవా భారత్

సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper

seva bharat

ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | మంగళవారం 30- జనవరి- 2024

RAMBABU
MEDIA HOUSE

BEST PRICE

Complete Cinema Package

CG - VFX	POSTER DESIGNINGS
MOTION TEASER	POSTERS PRINTING
DI - COLOUR GREDING	PHOTO CARDS PRINTING
MATT PAINTINGS	HOARDING (AP)
2D - 3D WORKS	BUS ADDS
WIRE REMOVAL	BUS SHELTERS
GREEN MATT STUDIO	AUTO ADS
EDITING	THEATER STANDEE
LYRICAL SONGS	LOLLI POPS
SHORT FILMS	FLEX PRINTING
PHOTO SHOOT	METRO PILLER PUBLICITY
TRAILERS	BIG SCREENS
TITLES & BANNER ANIMATION	DIGITAL PROMOTION
DUBBING TELUGU, TAMIL, HAINDI, MALAYALAM, KANNADA	PRINT MEDIA PROMOTION
SOUND EFFECTS	MOVIE (PRO)
5.1 MIXING	FILM DISTRIBUTION
BACKGROUND MUSIC	OTT & ATT BUSINESS
SONGS	OVERSEAS BUSINESS
MOVIE SUBTITLES TELUGU, HINDI, TAMIL, KANNADA, MALAYALAM	OTHER LANGUAGE BUSINESS TELUGU TO HINDI, TAMIL, KANNADA, MALAYALAM

RED CAMERA Mx

S.No.	Camera	Lens Details
1	RED Mx / Red Scarlet	Illumina Lenses + HR Zoom
2,	RED EPIC 5.0	Illumina Lenses + Allura Zoom
	wide angle 10mm	10mm
3	Sony 7 SIII	16-35, 70-200

rambabumediahouse@gmail.com

Ph: 8019014080

Office: Srinagar Colony, Hyderabad

DIGITAL SCREENING ASSISTANCE

SANDHYA MOTION PICTURES

URVASI

రండి అమ్మానాన్న అనాధుల పుణ్యక్షేత్రం
సేవాభారత్ తో కలిసి సమాజానికి సేవ చేద్దాం

9066 417 417
Contact: 9066 418 418

మీరు విరాళం ఇవ్వలనుకుంటే దయచేసి సంప్రదించవలసిన నెంబర్లు

seva bharat

రండి... సమాజానికి సేవ చేద్దాం...!

Seva Bharat Website Launched

www.sevabharath.com

Gattu Shankar, Founder
Sravani, Chairman of Seva Bharat

www.cinemaabazar.com

సినిమా-బజార్

Telugu Cinema Daily e Paper

ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | మంగళవారం 30- జనవరి- 2024

చిరంజీవి గారికీ 'పద్మవిభూషణ్' పురస్కారం వరించడం ఎనలేని సంతోషాన్నికలిగించింది : అంబికా కృష్ణ

ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయ వేత్త, సినీ నిర్మాత అంబికా కృష్ణ ఈ రోజు (జన వరి 29న) ఉదయం చిరంజీవి నివాసం లో కలిసి పద్మ విభూషణ్ వచ్చిన సంద ర్భంగా చిరంజీవికి అభినం దనలు తెలియచేసారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడు తూ... "భారత చలన చిత్రసీ మలో తనదైన ప్రత్యేక స్థానాన్ని 'స్వయంకృషి'తో సాధి ంచుకున్న మిత్రులు చిరంజీవి గారిని భారతావని లో రెండవ ప్రతిష్ఠా త్మక 'పద్మవి భూషణ్' పురస్కా రం వరిం చడం ఎనలేని సంతో షాన్ని కలిగించిం ది. నటన లోకి ఎంతో తపనతో అడుగుపెట్టిన చిరంజీవి గారు తనకు వచ్చిన ప్రతి పాత్రను, చిత్రాన్నీ మన సుపెట్టి చేశారు. కాబట్టే ప్రేక్షక హృదయాలను గెలుచుకు న్నారు. అగ్రశ్రేణి కథానాయ కుడిగా సుస్థిర స్థానాన్ని. అంతే కాకుండా సామాజిక సేవా రంగంలో చిరంజీవి గారు చేస్తున్న సేవలు ఎందరికో మరె ందరికో ఆదర్శంగా నిలిచాయి. అయో ధ్య బాల రామయ్య ను దర్శిం చుకున్న మూడు రోజు ల్లోనే ఈ పురస్కారం రావడం విశేషం. పద్మవిభూషణ్ పురస్కా రానికి ఎంపికైన శుభ సంద ర్భంగా చిరంజీవి గారికి హృద యపూర్వక అభినందనలు తెలి యచేస్తున్నాను." అన్నారు.

మాచో స్టార్ గోపీచంద్ 'భీమా' మార్చి 8న మహా శివరాత్రికి విడుదల

మాచో స్టార్ గోపీచంద్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భీమా' ప్రమోషనల్ యాక్టివిటీస్ ఇటీవల మేకర్స్ ఫస్ట్ ఆఫర్‌ను లాంచ్ చేయడంతో ప్రారంభమ య్యాయి. ఫస్ట్ ఆఫర్ వీడియో అందరినీ ఆశ్చర్యపరిచింది. విజు వల్స్ అద్భుతంగా ఉ న్నాయి. గోపీచంద్ రూత్ లెస్ పోలీసుగా కనిపించారు. ఫస్ట్ ఆఫర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ హర్ష తెలుగులోకి పరిచయం అవుతున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా మేకర్స్ గోపీచంద్ సరికొత్త పోస్టర్‌తో సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేశారు. పోస్టర్ లో పోలీసు అవతార్‌లో ఫెరోషియస్ గా కనిపించారు గోపీచంద్. భీమా మహా శివరా త్రికి మార్చి 8న థియేటర్ల లోకి రానుంది. పండుగ సెలవు లు కలిసిరాబోతున్న మాస్ సినిమాకి ఇది పర్ఫెక్ట్ డేట్.ఈ సినిమాలో గోపీచంద్ సరసన ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. స్వామి జె గౌడ సినిమాటోగ్రాఫర్ కాగా, సలార్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.

దిల్ రాజు చేతికి లక్ష్ చదలవాడ 'ధీర'

టాలీవుడ్ సర్కిల్‌లో దిల్ రాజుకున్న బ్రాండ్ గురించి తెలిసిందే. దిల్ రాజు చేయి పడితే ఆ ప్రాజెక్ట్ స్థాయి మారిపోతోంది. నిర్మాతగానూ, డిస్ట్రిబ్యూటర్‌గానూ దిల్ రాజు కు ఉన్న అనుభవం అటు వంటిది. ఓ సినిమాను అంచనా వేయడంలో ఆయన శైలి ప్రత్యే కం. అలాంటి దిల్ రాజు ప్రస్తుతం లక్ష్ చదలవాడ సిని మాను తీసుకున్నాడు. నైజాం, నైజాగ్ హక్కుల్ని దిల్ రాజు తీసుకున్నారు. దీంతో ధీర మీద అందరి దృష్టి మరింతగా పడింది.లక్ష్ చదలవాడ 'ధీర' అంటూ ఓ మంచి కమర్షియల్ సబ్జెక్టుతో రాబోతున్న సంగతి తెలిసిందే. వలయం, గ్యాంగ్‌స్టర్ గంగరాజు వంటి హిట్ సినిమాల తరువాత లక్ష్ మరోసారి మాస్ ప్రేక్షకుల్ని మెప్పించేందుకు సిద్ధమయ్యారు. ఈ మూవీని చదలవాడ బ్రదర్స్ సమర్పణలో శ్రీ తిరుమల తిరుపతి వెంక టేశ్వర బ్యానర్ మీద పద్మావతి చదలవాడ నిర్మించారు. విక్రాం త్ శ్రీనివాస్ దర్శకత్వం వహిం చిన ఈ ప్రాజెక్ట్ మీద అందరి లోనూ అంచనాలు ఏర్పడ్డాయి. ఆబ్రెడీ ధీర గ్లింప్స్, టీజర్ ఇలా అన్నీ కూడా సినిమా మీద బజ్‌ను క్రియేట్ చేశాయి. ధీర సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తయ్యాయి. ఇక దిల్ రాజు బ్రాండ్ మీద ఈ చిత్రం ఫిబ్రవరి 2న గ్రాండ్‌గా విడుదల కానుంది. దీంతో ఆడియెన్స్ లోనూ ధీర మీద మరింత ఆసక్తి పెరిగింది.

"అంబాజీపేట మ్యారేజి బ్యాండు"లో ప్రతి క్యారెక్టర్ బ్యూటిఫుల్ గా ఉంటుంది - హీరోయిన్ శివానీ నాగరం

'అంబాజీపేట మ్యారేజి బ్యాం డు' చిత్రం ద్వారా కథానా యికగా పరిచయమ వుతున్నది శివానీ నాగరం. చక్కటి గ్రామీ ణ కథ ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వడం ఆనందంగా ఉ ందని చెప్పింది భామ. సుహాస్ హీరోగా దుశ్యంత్ కటికనేని దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఫిబ్రవరి 2న విడుదల కానుంది. ఈ సందర్భంగా శివా నీ నాగరం పాత్రికేయులతో మా ట్లాడుతూ 'హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్‌కు వెళ్లే కథానాయికగా సెలెక్ట్ చేయడం ఆనందంగా అనిపించింది.ఈ సినిమా కోసం నెల రోజుల పాటు ప్రిపేర్ అయ్యాను. ప్రతి డైలాగ్‌ను గుర్తుపెట్టుకున్నా. దాంతో షూటింగ్‌లో కష్టమని పించలేదు. ఈ సినిమాలో నేను లక్ష్మి అనే అమ్మాయి పాత్రలో కనిపిస్తాను. నాకు కూచిపూడి డ్యాన్స్‌లో మంచి అనుభవం ఉ ంది. పిల్లలకు సంగీతం నేర్పిస్తు ంటా. దాంతో డ్యాన్స్ విషయ ంలో అంత కష్టంగా అనిపించ లేదు. హీరోయిన్‌గానే కాదు.. కథలో కీలకంగా ఉండే పాత్రలు చేయడానికైనా సిద్ధంగా ఉన్నా. ప్రతిభ కలిగిన తెలుగమ్మా యిలు ఇండస్ట్రీలో చాలా మంది ఉన్నారు. తెలుగమ్మాయిలు హీరోయిన్స్‌గా నటిస్తే భాష విషయంలో ఎన్నో అడ్వాంటేజేస్ ఉంటాయి' అని చెప్పింది.

200 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా పుష్ప రూల్స్ బిగిన్

సుకుమార్ రైటింగ్స్ అసోసియే షన్‌తో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జీనియస్ డైరెక్టర్ సుకు మార్ పుష్ప-2 స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా 2024 ఆగస్టు 15న రిలీజ్‌ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా జీనియస్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వం లో తెరకెక్కిన పుష్ప ది రైజ్.. ఎంతటి సంచలన విజయం సాధించిందో ప్రత్యేకంగా గుర్తు చేయాల్సిన అవసరం లేదు. 2021 బిగ్గెస్ట్ కమర్షియల్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది పుష్ప. అల్లు అర్జున్ కెరీర్ లోనే అతిపెద్ద విజయంగా నిలవడంతోపాటు.. తనకు జాతీయస్థాయి అవార్డు తెచ్చి పెట్టిన చిత్రంగా పుష్ప నిలిచింది. దీంతో దీనికి సీక్వెల్ గా తెరకెక్కుతోన్న పుష్ప-2 ద రూల్ చిత్రం పై భారీ అంచనాలు పెరిగాయి. ఎప్పుడె ప్పుడు ఈ సినిమా విడుదలవు తుందా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రేక్షకులకు చిత్ర యూనిట్ ఇటీవల ఈ చిత్రం విడుదల తేదీని ప్రకటించి అభి మానులకు, ప్రేక్షకులకు గుడ్ న్యూస్ అందించిన విషయం తెలిసిందే. అయితే మేకర్స్ సోమవారం మరో ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ను ఇచ్చారు. మరో రెం డొందల రోజుల్లో పుష్ప రూల్ బిగిన్ కాబోతుందని, విడుదల తేదీని మరోసారి కన్‌ఫర్మ్ చేస్తూ 2024 ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ప్రస్తుతం పుష్ప-2 శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. త్వర లోనే ఈ చిత్రానికి సంబం ధించిన మరిన్ని ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్ రాబోతున్నాయి.

ఇండస్ట్రీ, ప్రింట్, వెబ్, టెలివిజన్ మీడియా కలిసి ఒకటిగా పని చేయాలి

తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ కౌన్సిల్ మరియు తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్

సంక్రాంతి సినిమాల విడుదలపై ఇప్పటికి కూడా కొనసాగుతున్న కొన్ని అంశాల గురించి అదేవి ధంగా తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ కౌన్సిల్, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ మరియు గిల్డ్ నుంచి కొంత మంది ప్రొడ్యూసర్ సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిసి ఇండస్ట్రీ గురించి చర్చించిన విషయాలు గురించి మాట్లాడ టం జరిగింది. ఈ సమా వేశం లో తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిల్ రాజు గారు, తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ దామో దర్ ప్రసాద్ గారు, తెలుగు ఫిలిం ప్రెసిడెంట్ దామోదర్ ప్రసాద్ గారు, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ టి. ప్రసన్నకుమార్ గారు, వై వి ఎస్ చౌదరి గారు, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ సునీల్ నారంగ్ గారు, సీఫుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వివేక్ కూచిబొట్ల గారు మరియు ఏ కే ఎంటర్టైన్మెంట్స్ నుంచి రాజేష్ గారు పాల్గొన్నారు.